ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -88 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం17 జులై 2026

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

**ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ**

**డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్**

**సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి**

**పార్టీలకు సమయం ఇవ్వాలని విన్నపం**



**న్యూఢిల్లీ,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు.**మిగతా 2లో...**

# 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

**9వ తరగతిలో మూడో భాషను ఆపేయాలన్న కోర్టు**

**ఇది విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచుతుందని వ్యాఖ్య**

**కొత్త భాషను 6వ తరగతిలోనే ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచన**

**తమిళనాడులో నవోదయ కేసు విచారణలో ఈ వ్యాఖ్యలు**




**న్యూఢిల్లీ,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** 9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి**మిగతా 2లో...**

# పట్టాలెక్కనున్న తొలి హైడ్రోజన్ రైలు

**నేడు జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** దేశంలో తొట్టతొలి హైడ్రోజన్ రైలు పట్టాలెక్కనున్నది. హర్యానాలోని జింద్ నుంచి ఆ రైలు ప్రారంభంకానున్నది. ప్రధాని మోదీ నేడు ఆ కొత్త రైలుకు పచ్చజెండా ఊపనున్నారు. హైడ్రోజన్ రైలు భారతీయ రైల్వే చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించనున్నది**మిగతా 2లో...**

# పీపీపీ ప్రాజెక్టులతోనే వేగంగా అభివృద్ధి

**పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం**

**ప్రతీ ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్**

**నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం**

**మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు**

**పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల**



**అమరావతి, జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.**మిగతా 2లో...**

# అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు



**కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్**

**జగన్ అధ్యక్షతన వైసీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం**

**ప్రభుత్వ భూములను దోచిపెడుతున్నారని మండిపాటు**

**అమరావతిలో చదరపు అడుగుకు రూ. 20 వేలకు పైగా ఖర్చు చూపిస్తున్నారని ఆరోపణ**

**ప్రతి రంగంలో మాఫియా రాజ్యమేలుతోందని విమర్శ**

**అమరావతి, జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసిన జగన్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉభయ సభల్లో గళం విప్పాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోటీ పరీక్షలు నిర్వహించకుండానే డీఎస్సీ పోస్టులను భర్తీ చేయడం**మిగతా 2లో...**

# 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**బిజినెస్ జాబితాను విడుదల చేసిన సెక్రటరీ జనరల్**



**న్యూఢిల్లీ,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల**మిగతా 2లో...**

# ఈ నెల 22న తల్లికి వందనం

**అమరావతి, జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఈ పథకం అమలు, మార్గదర్శకాల కోసం పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గురువారం జీవో నెం.15, జీవో నెం.16 జారీ చేశారు. ఈ పథకం కోసం రూ.10,120.78 కోట్లు **మిగతా 2లో...**




# బోనమెత్తిన గోల్కొండ

**గోల్కొండ కోటలో ప్రారంభమైన ఆషాడ బోనాల ఉత్సవాలు**

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు**

**కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ పూజలు**

**వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ**

**హైదరాబాద్,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు**మిగతా 2లో...**



# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

**ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా**

**త్వరగా కోలుకుని మళ్లీ విధుల్లోకి రావాలని ఆకాంక్ష**

**హైదరాబాద్,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ **మిగతా 2లో...**



# జగన్నాథ రథయాత్రలో అపశృతి

**తొక్కిసలాటలో ఒకరు మృతి**

**వందమందికి పైగా భక్తులకు గాయాలు**



# అర్జియం సి ఈ టీ, విభాగంలో పీహెచ్డీ, విజయవంతంగా పూర్తి చేసిన జీ. సులక్షణ



**పాణ్యం, ప్రతినిధి జులై 16, (ప్రజా రిపబ్లిక్ న్యూస్),**
స్థానిక రాజీవ్ గాంధీ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీఎంసీఈటీ) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగానికి చెందిన అధ్యాపకురాలు జి. సులక్షణ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం (జె యన్ టి యూ ఎ) నుండి పీహెచ్డీ పట్టాను విజయవంతంగా పూర్తి చేశారు.డా. కె. గోవర్ధన్ రెడ్డి, పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించిన ఆమె, 2026 జూలై 10న డాక్టరేట్ను సాధించారు. ఆమె పరిశోధనా సిద్ధాంతం ఎనర్జీ ఎఫిషియెంట్ డేటా అక్యుమ్యులేషన్ అండ్ క్యూఓఎస్ ఎన్హాన్స్ రూటింగ్ ఇన్ డబ్ల్యూఎస్ఎన్ఎస్ యూజింగ్ మొబైల్ సింక్" అనే అంశంపై సాగింది. ఈ పరిశోధన వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్లలో శక్తి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడం, డేటా సేకరణను సమర్థవంతంగా నిర్వహించడం మరియు సేవా నాణ్యత క్యూఓఎస్ ను మెరుగుపరచే రూటింగ్ విధానాల అభివృద్ధికి దోహదపడుతుంది.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డా. ఎం. శాంతిరాముడు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శివరాం, కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. జయచంద్ర ప్రసాద్, డీన్ డా. డి.వి. అశోక్ కుమార్ , సి.ఎస్.ఈ. (డేటా సైన్స్) విభాగాధిపతి డా. బి. భాస్కర్ రావు , మరియు అధ్యాపక బృందం డా. జి. సులక్షణ హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యా, పరిశోధనా రంగాల్లో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యం

## జిల్లాలో కొనసాగుతున్న "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో"






**నంద్యాల క్రైం, జూలై 16, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా రాత్రి వేళలలో గస్తీ ,విజిబుల్ పోలిసింగ్, రోడ్డు ప్రమాదాలు నియంత్రించుటకు ప్రతిరోజు జిల్లాలోని ప్రధాన రహదారులలో గురువారం స్టాప్ – వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించడంతో పాటు వాహనాలు తనిఖీ చేయాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయడంతో పాటు లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులు, భద్రతా ప్రమాణాలను పాటించాలని, ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృషిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు, సరైన జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే డయల్–100/112కు సమాచారం అందించాలని సూచించారు.

# అమర్‌రాజాకు లోకేశ్ అభినందనలు

## ఎపిలో జరిగిన అవమానాలకు క్షమాపణలు



**అమరావతి,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అమరరాజాకు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జగన్ హయాంలో సొంత రాష్ట్రంలో ప్రోత్సాహం దక్కాల్సిన సంస్థకు ఇబ్బందులు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వైసీపీ హయాంలో అమరరాజా వేధింపులకు గురైందని పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ మళ్లీ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా మారిందని స్పష్టం చేశారు. అమరరాజా భవిష్యత్తు విస్తరణలో ఏపీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. 'ఆంధప్రదేశ్ మీకు క్షమాపణ చెప్పాలి' అంటూ గల్లా జయదేవ్‌కు మంత్రి లోకేశ్ బహిరంగ క్షమాపణ చెప్పారు.

# ఎడ్యుకేషన్ జిహాద్ పై బిజెపి ఆగ్రహం

## సైదాబాద్ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

## బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు డిమాండ్



**హైదరాబాద్,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):**
'ఎడ్యుకేషన్ జిహాద్' ఉదంతాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి స్పష్టం చేశారు. ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిష్పాక్షికమైన, సమగ్రమైన దర్యాప్తు జరపాలన్నారు. పాఠశాల యాజమాన్యంతో పాటు కారకులైన ప్రతి ఒక్కరిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని రాంచందర్ రావు పేర్కొన్నారు. సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 'ఎడ్యుకేషన్ జిహాద్' తారాస్థాయికి చేరిందంటూ ఆయన మండిపడ్డారు. ఇందుకు పాతబస్తీ సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్ ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి కల్మా, సూరా అల్–ఫాతిహాలను చదివి రావాలని హోమ్‌వర్క్‌గా ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా 'కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్' అని, రేవంత్ చేసిన ఓటు బ్యాంకు, ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల వల్లే ఇలాంటి తీవ్రవాద ఆలోచనలు ఉన్న శక్తులకు తెగింపు పెరిగిందని రాంచందర్ రావు మండిపడ్డారు. తమ బిడ్డ చేత బలవంతంగా కల్మా రాయించడాన్ని గమనించి, పాఠశాల యాజమాన్యాన్ని ధైర్యంగా నిలదీసిన ఆ చిన్నారి తల్లి సాహసాన్ని తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన ఉదంతం వెలుగులోకి వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ సదరు పాఠశాల యాజమాన్యంపై ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేవలం ఒక ముస్లిం టీచర్‌ను బాధ్యతల నుంచి తప్పిస్తే సరిపోదని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత స్కూల్ మేనేజ్‌మెంట్‌దేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందువుల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో చెప్పడానికి ఈ ఘటనే ఉదాహరణ అని రాంచందర్ రావు పేర్కొన్నారు. హిందూ విద్యార్థులు, వారి కుటుంబాల భద్రత, ఆత్మగౌరవం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కళ్లు మూసుకుని వ్యవహరిస్తోందని మండిపడ్డారు. హిందూ విద్యార్థులపై వారి మతానికి సంబంధం లేని ప్రార్థనలు, కల్మాలు బలవంతంగా రుద్దడం ఏమాత్రం సహించబోమన్నారు. కొన్ని కాన్వెంట్ స్కూళ్లలో హిందూ విద్యార్థులు బొట్టు పెట్టుకుని రాకూడదని ఒత్తిడి చేస్తూ మతాచారాలకు దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యా సంస్థలు విద్యను అందించాలే తప్ప, విద్యార్థులపై ఏ మతాన్నీ రుద్దే హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రతి విద్యార్థి రాజ్యాంగ హక్కులను గౌరవించాల్సిన బాధ్యత అన్ని పాఠశాలలపై ఉందన్నారు.

# న్యాయమైన వేతనం, ఉద్యోగ భద్రత కోసం

# ఎంపీఈవోల ఆందోళన

**కర్నూలు కలెక్టరేట్ ఎదుట నిరసన..**
**డిమాండ్ల పరిష్కారం లేకుంటే సహాయ నిరాకరణ ఉద్యమానికి హెచ్చరిక**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16)**
ఉమ్మడి కర్నూలు జిల్లాలో గత 12 ఏళ్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న మల్టీ పర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు (ఎంపీఈవోలు) కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మావతిని కలిసి తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీఈవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బసవరాజు మాట్లాడుతూ, 2014లో డీఎస్సీ ద్వారా నియమితులైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రూ.12 వేల ప్రాథమిక వేతనం, రూ.3 వేల ఇన్సెంటివ్ కలిపి మొత్తం రూ.15 వేలే అందుతోందని తెలిపారు.అలాగే గత ఆరు నెలలుగా నిధి పోర్టల్‌లో ఏర్పడుతున్న జాప్యాల కారణంగా జీతాలు సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా వేతనాలను పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కాకపోతే ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సహాయ నిరాకరణ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. న్యాయం జరిగే వరకు విధులకు హాజరుకాబోమని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు, ఎంపీఈవోలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యోగా పోటీలు ముగింపు

## బాలుర విభాగంలో ఇండస్, బాలికల విభాగంలో కేశవరెడ్డి పాఠశాల జట్లు ఓవరాల్ ఛాంపియన్లు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16)**
కర్నూలు జిల్లా యోగ సంఘం ఆధ్వర్యంలో, యునైటెడ్ క్లబ్ సహకారంతో గత రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. పోటీల్లో బాలుర విభాగంలో ఇండస్ పాఠశాల జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలవగా, బాలికల విభాగంలో కేశవరెడ్డి పాఠశాల జట్టు విజేతగా అవతరించింది.బాలుర విభాగంలో పెద్దపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు ద్వితీయ స్థానం, రిడ్జ్ పాఠశాల మరియు పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాలను సాధించాయి. బాలికల విభాగంలో ఆదోని లీలాస్ హైస్కూల్ ద్వితీయ స్థానం, మాంటి ఇంటర్నేషనల్ స్కూల్ మరియు ఏథెనా ఇంగ్లీష్ మీడియం స్కూల్ జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాల్లో నిలిచాయి.
పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి యునైటెడ్ క్లబ్ అధ్యక్షుడు వై. భీమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ప్రశంసాపత్రాలు, వ్యక్తిగత బహుమతులను అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగా సాధన అలవాటు చేసుకుంటే ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరిగి విద్యలోనూ మెరుగైన ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.
కార్యక్రమంలో పోటీల అబ్జర్వర్ శ్రీనివాసులు, యునైటెడ్ క్లబ్ గేమ్స్ కార్యదర్శి చెన్నకేశవ రాజు, జిల్లా యోగ సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టి, కార్యదర్శి మునిస్వామి, సంఘ సభ్యులు కేశవ, గంగాధర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు: కమిషనర్ చల్లా ఓబులేసు

## గార్బేజ్ పాయింట్లపై ప్రత్యేక దృష్టి నగర పరిశుభ్రతకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16)**
నగరంలో పారిశుద్ధ్య పనులను పక్కాగా, పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆయన ఏ.క్యాంపు, జొహరపురం ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం సెట్కూరు కార్యాలయం వద్దనున్న అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి నిర్వహణ, పరిశుభ్రతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని గార్బేజ్ పాయింట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా సకాలంలో తరలింపు చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రతిరోజూ నిర్దేశిత పనులను పూర్తిచేయాలని, ప్రతి ఒక్కరూ ఉత్తమ పనితీరును కనబరుస్తూ నగర పరిశుభ్రతకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య సేవలను నిరంతరం అందించాలని సూచించారు.

# కర్నూలు జిల్లాలో రాత్రివేళల విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం

## నేరాల నియంత్రణ, ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి - రహదారి ప్రమాదాల నివారణకు 'స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా రాత్రివేళల్లో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని పోలీసులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నారు.
విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలు చేపట్టారు. కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించారు.
కర్నూలు నగరంలో కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలతో పాటు ఏటీఎంల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి భద్రతా చర్యలను మరింత పటిష్టం చేశాయి.
అలాగే రహదారి ప్రమాదాల నివారణ కోసం 'స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, దీర్ఘ ప్రయాణాలు చేసే వాహనదారులకు విశ్రాంతి అవసరంపై అవగాహన కల్పిస్తున్నారు. నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పోలీసులు తెలిపారు.
ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్–112 లేదా డయల్–100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : కామ్రేడ్స్

**రైల్వే కోడూరు జూలై 16 రిపబ్లిక్ న్యూస్.**



ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ తిరుపతి నగర కార్యదర్శి ఎన్ డి రవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చాముండేశ్వరి, రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జై చంద్ర డిమాండ్ చేశారు,

ఈ సందర్భంగా ఏఐటియుసి తిరుపతి నగర కార్యదర్శి ఎన్ డి రవి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చాముండేశ్వరి ఏఐటీయూసీ రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దాసరి జయచంద్ర లు మాట్లాడుతూ ఆశలను గౌరవప్రదంగా చూడాలని అలాకాకుండా కొన్ని పీహెచ్సీలలో ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, డాక్టర్లు ఒసేయ్ అనే పదజాలం వాడుతున్నారని, ఆఫ్టాల్ అనే పదజాలం వాడుతున్నారని,కొన్ని పీహెచ్సీలలో పారిశుధ్య కార్మికుల వలె చూస్తున్నారని,కొన్ని పీహెచ్సీలలో ఓపీలు రాయిస్తున్నారని,కొన్ని ప్రాంతాల్లోదగ్గర్లో నైట్ డ్యూటీలు వేస్తున్నారని,ఇలాంటివి ఆశా వర్కర్స్ పని కాదని గతంలో కూడా డి ఎం హెచ్ ఓ దృష్టికి తీసుకు పోవడంతో ఆప్రాంతాలలో పరిష్కారమయ్యాయని,మరికొన్ని ప్రాంతాలలో ఇంకాఅ సంస్కృతి కొనసాగుతొందని,మరికొన్ని ప్రాంతాలలో మీరుమాపై డిఎంహెచ్వో దృష్టికి తీసుకెళ్తారా మాపై కంప్లైంట్లు చేస్తారా అని ఇబ్బంది పెడుతున్నారని వీటిని ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని తగిన చర్యలు తీసుకుంటామని ఇది అందరూ దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు కచ్చితంగా ఆశా వర్కర్లను గౌరవంగా చూడాలని ఆశా వర్కర్స్ వద్ద ఆశా వర్కర్స్ పని మాత్రమే చేయించాలని అదనపు పనులు చేయించవద్దని వారు అన్నారు,

సానుకూలంగా స్పందించిన డీఎంహెచ్ఓ ఇలాంటివి జరగనివ్వమని ఎక్కడైనా సిబ్బంది తక్కువగా ఉంటే ఆశా వర్కర్లను ఒప్పించి సహకారం కోరుతాము తప్ప డ్యూటీలు వేసి వేధించడం ఇబ్బంది పెట్టడం ఎక్కడా జరగదని అలాంటివి ఎక్కడైనా ఏమైనా జరిగితే మా దృష్టికి తీసుకురండి వాటిని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు, అలాగే మీరు కోరిన ఆశ వర్కర్ సమస్యలను పరిష్కరించాల్సింది రాష్ట్ర ప్రభుత్వమని వినతి పత్రం ద్వారా మీరిచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం వాటిని పరిశీలించి తగు చర్య తీసుకుంటుందని ఆయన అన్నారు

ఈకార్యక్రమంలో ఏఐటియుసి తిరుపతి నగర కార్యదర్శి ఎన్ డి రవి ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చాముండేశ్వరి రైల్వే కోడూరు నియోజకవర్గ ఏఐటియుసి కార్యదర్శి దాసరి జయచంద్ర మరియు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కుమారి వెంకటసుబ్బమ్మ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం వరుణ యాగం

### కాశీ విశ్వేశ్వర ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రత్యేక పూజలు



**అనంతపురం/గుత్తి, జూలై 16:( రిపబ్లిక్ న్యూస్)**వర్షాభావంతో అల్లాడుతున్న రైతులకు ఊరట కలగాలని, రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి సాగు, తాగునీటి సమస్యలు తొలగిపోవాలని ఆకాంక్షిస్తూ గుత్తి పట్టణంలోని పురాతన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు వరుణ యాగం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

ఇటీవల వర్షాలు కురవక రైతులు సాగునీరు, తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని కాశీ విశ్వేశ్వర స్వామిని వేడుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంటలు సమృద్ధిగా పండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని యాగంలో సంకల్పించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ కన్వీనర్ కప్పలబండ మధుసూదన్ రెడ్డి, మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా, మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్ కుమార్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు కోన మురళీధర్ రెడ్డి, సి.వి. రంగారెడ్డి, రాం రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం, రమేష్ రెడ్డి, వరదరాజులు, కలగట్ల రాము, మల్లికార్జున, ఉభిచర్ల నారాయణస్వామి, ఖురేషి అన్వర్, కేఎం రంగనాయకులు, బళ్లారి హరినాథ్ రెడ్డి, రంగప్రసాద్ రాయల్, అరుణ్ కుమార్, నెమతాబాద్ రఘునాథ్ రెడ్డి, వెల్డింగ్ అబ్దుల్ రౌఫ్, పోలీస్ అబ్దుల్, ఎల్ఐసీ హరినాథ్ రెడ్డి, డీఎం మహబూబ్ బాషా, జాకం దేవవారం, ఇంతియాజ్, హుసేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపాక కామాక్షమ్మ జ్ఞాపకార్థం భారీ అన్నదానం

### ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు భారీ వస్త్ర దానం







**రైల్వే కోడూరు జూలై 16 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలం మాలే మార్పురం గ్రామములో ప్రత్యేక గుర్తింపు ఉన్న తాళ్లపాక కామాక్షమ్మ జ్ఞాపకార్థం ఏడూరు సందర్భంగా ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు చిన్నారులకు బాల బాలికలకు వృద్ధులకు దివ్యాంగులకు, వృద్ధ మహిళలకు, పురుషులకు భారీ అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది మరియు ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు భారీ వస్త్ర దానం ఏర్పాటు చేయడం జరిగినది, తాళ్లపాక కామాక్షమ్మ కుటుంబ సభ్యులు,

కార్యక్రమ కార్య నిర్వాహకులు వారి కుమారుడు, తాళ్లపాక రామకృష్ణయ్య, వారి కోడలు శివజ్యోతి మనవరాలు ఆకర్ష మనవడు అభిరాం మరియు బొమ్మవరం అమరావతి, బొమ్మ వరం నరసింహులు, బొమ్మ వరం జగదీశ్వర్, బొమ్మ వరం గీతిక జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు పేద విద్యార్థిని విద్యార్థులకు వస్త్రాలు, నగదు బహుమతి పంపిణీ చేయడం జరిగినది, జీవనజ్యోతి ఆనంద నిలయ ఆశ్రమం నిర్వాహకులు ఆశ్రమ చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య, భోజనం ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్, కీర్తిశేషులు కామాక్షమ్మ కు నివాళులు అర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు,



మానవత్వం చాటుకున్న ఓబులవారిపల్లి పోలీసులు:- విధి నిర్వహణలో ఓబులవారిపల్లె పోలీసులు పంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆనంద నిలయం ఆశ్రమ విద్యార్థులు చెప్పులు లేక మండుటెండలో ఇబ్బందులు పడుతుంటే గమనించిన ఆశ్రమ చైర్మన్ సుబ్రహ్మణ్యం పోలీసుల దృష్టికి తీసుకువెళ్లగా హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ కార్తీక్ కుమార్ పేద విద్యార్థుల పరిస్థితిని గమనించి దగ్గరలోని చెప్పుల దుకాణం కు వెళ్లి ఆ పేద విద్యార్థి విద్యార్థినులకు అందరికీ పాదరక్షలు (చెప్పులు ) కొని వారికి ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఆశ్రమ చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రభుత్వ భూమిలో పట్టాలు ఇవ్వాలంటూ రెండో రోజు రిలే దీక్షలు




**అనంతపురం/గుత్తి, జూలై 16: (రిపబ్లిక్ న్యూస్ )**

గుత్తి పట్టణంలోని 565689 సర్వే నంబర్ల ప్రభుత్వ భూమిలో అర్హులైన పేదలకు ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గుత్తి తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన ప్రసాద్ ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. గుత్తి మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తరలివచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే స్పందించి 565689 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమిని అర్హులైన నిరుపేదలకు కేటాయించి పట్టాలు అందజేయాలని కోరారు. డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సోమశేఖర్, గురుప్రసాద్, సంజీవ, విజయవర్ధన్, రంగదాసు, రవి, మద్దిలేటి, రంగనాయకులు, మహేష్, మల్లి, ఓబులేసు, నాయకులు, అడవి రాముడు, శివశంకర్, లాలెప్ప, రజాపురానికి చెందిన లాలు, ఆటో అంజి, సుంకమ్మ, అనిత, లక్ష్మీదేవి, మాధవి, అపర్ణ, శివమ్మ, సరిత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

**-శాస్త్రవేత్త రమాదేవి ,ఏడి చెన్నయ్య..**

**బండి ఆత్మకూరు, జూలై 16, (రిపబ్లిక్ న్యూస్):-**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త రమాదేవి తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఆమె సూచించారు. గురువారం బండి ఆత్మకూరు మండలం, అయ్యవారి కోడూరు రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాస్త్రవేత్తతో పాటు నంద్యాల డిఆర్సి డిడి చెన్నయ్య, స్థానిక మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ఎల్ నినో ముప్పుపై కేంద్ర ప్రభుత్వంతో పాటు పలువురు నిపుణులు ముందుగానే హెచ్చరించడం జరిగిందన్నారు. అయితే ఖరీఫ్ సాగు రైతులకు ఎంతో కీలకమన్నారు. కానీ




సకాలంలో వర్షాలు కురవకపోవడం వల్ల రైతులు సాగుచేసిన పైర్లు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో రైతులు పత్తి,మొక్కజొన్న, ఆముదం, కొర్ర, సజ్జ, సోయాబిన్ వంటి పంటలను వేశారన్నారు. అవి ఇప్పుడు వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయి రైతులు నష్టాలు చవిచూసే అవకాశం ఉందన్నారు. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల సవాళ్లు ఎదురైనప్పుడు రైతులు ప్రత్యామ్నాయ పద్ధతుల్లో పంటల చేపట్టాలని వ్యవసాయ అధికారులు కోరారు. రైతులు ఏక పంట సాగు విధానానికి స్వస్తి చెప్పి బహుళ పంట సాగు విధానంతో ముందుకు వెళితే మంచి దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. దీనివల్ల రైతులు నష్టాల ఊబి నుంచి గట్టెక్కవచ్చునన్నారు. అలాగే సాగు నీటి సంరక్షణ, తేమ నిర్వహణ, అంతర పంటల సాగు, స్థానిక పరిస్థితులకు అనువైన ప్రత్యామ్నాయ పంటల విధానాలపై దృష్టి సారించాలనీ వ్యవసాయ అధికారులు ఈ సందర్భంగా రైతులకు విన్నవించారు.

**పంట బీమా పంట నమోదు తప్పనిసరి**

ప్రస్తుత వర్ష బావ పరిస్థితులలో రైతులు సాగు చేసిన పంటలను తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. అలాగే ముందస్తుగా పంట బీమా చేసుకోవాలని ఏఓ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిఆర్సి ఏఓలు వెంకటేశ్వర్లు చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య, శ్రీనివాసరెడ్డి, జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

# ఎడిటర్ రమణమూర్తి పై ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - సిహెచ్ చంద్రశేఖర్




**రైల్వే కోడూరు జూలై 16 రిపబ్లిక్ న్యూస్**

ప్రజాస్వామ్య, లౌకిక, రాజ్యాంగ విలువలను కాపాడాలని నిరంతరం పోరాడుతున్న ప్రముఖ ప్రజాస్వామ్యవాది విజయవిహారం ఎడిటర్ రమణమూర్తిపై ఆర్ఎస్ఎస్,బీజేపీ మతోన్మాదులు చెప్పుతో దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన, హేయమైన ఖండనీయమైన చర్య అని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భిన్నా భిప్రాయాలను చర్చల ద్వారా ఎదుర్కోనే ముధైర్యం నీతి నిజాయితీ తెలివి లేక, భౌతిక దాడులకు పాల్పడడం ఫాసిస్టు మనస్తత్వానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును హింసతో అణచివేయాలనే ధోరణి,ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఒక ఛానల్ చర్చా వేదికలో, రమణమూర్తి మాట్లాడుతున్నప్పుడు, కశ్యప్ రెడ్డి, చెప్పుతో లైవ్ లో దాడి చేశారన్నారు. ఇది జర్నలిస్టులపై, ప్రజాస్వామ్యం పై దాడి అన్నారు. ఇటీవల దేశంలో ఆర్ఎస్ఎస్ బీజేపీ ప్రోత్సాహంతో ప్రజాస్వామ్యవాదులు, రచయితలు, మేధావులు, హేతువాదులు, సామాజిక కార్యకర్తలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్రలో భాగమని విమర్శించారు. రమణమూర్తిపై దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ప్రజాస్వామ్య, లౌకిక, శాస్త్రీయ భావజాలాన్ని విశ్వసించే ప్రజలంతా ఈ దాడిని ఖండించి, మతోన్మాద శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఐక్యంగా నిలవాలని సిహెచ్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు..

# ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### - ప్రజా సంఘాల డిమాండ్.



**బండి ఆత్మకూరు, జూలై 16, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం, ఏ.కోడూరు గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవిడ్, సుబ్బరాయుడు, కుళాయి స్వాములు సామాజిక శంఖారావంలో భాగంగా ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలను ప్రజల నుండి స్వీకరించారు. దీంతో కాలనీవాసులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు వారు వివరించారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ ,సిమెంట్ రోడ్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. స్మశాన వాటికకు స్థలం లేక ఇబ్బంది పడుతున్నట్లు వారు వివరించినట్లు ప్రజాసంఘాల నాయకులు వెల్లడించారు. అలాగే ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించకపోవడంతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారన్నారు. పేదలు అనుభవిస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రజాసంఘాల నాయకులకు దృష్టికి తెలియజేశారు. వీటితోపాటు అనేక రకాల సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దలు శాంతయ్య, మద్దిలేటి, నాగన్న, నాగమ్మ, వెంకటేశ్వర్లు ,మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు

# మా నాయకుడు చంద్రబాబును విమర్శిస్తే ఎంతటి వారినైనా సహించం: పులేల రమేష్ బాబు.

**రైల్వే కోడూరు జూలై 16 రిపబ్లిక్ న్యూస్.**

మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని తగిన రీతిలో బుద్ధి చెబుతామని రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పులేల రమేష్ బాబు వైసిపి నాయకులను తీవ్రంగా హెచ్చరించారు, రైల్వే కోడూరు మండలం రాఘవరాజపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ

ఎవరైనా ఎంతటి వారైనా చంద్రబాబుని నిష్కారణంగా దూషిస్తే సహించేది లేదని పులెల అన్నారు వైసిపి అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ చంద్రబాబు నాయుడుని,లోకేష్ బాబును ఏం పెట్టి పెంచావు అని తప్పుగా మాట్లాడడం బాధాకరమన్నారు లోకేష్ బాబు చేసిన తప్పేంటి నీవు చేసిన మంచి ఏంటి మీ తల్లిదండ్రులు నీకేం పెట్టి పెంచారు నీ స్థాయి ఏంది? చంద్రబాబు స్థాయి ఏంటి ,సోషల్ మీడియాలో ఏదో ఒకటి మాట్లాడి వాళ్ళ పార్టీలో గ్రేడింగ్ పెంచుకునే దాని కొరకు మర్యాద లేకుండా మాట్లాడడం పరిపాటి




అయిపోయింది ఈ నాగార్జున ఎదవ, మూర్ఖుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా డెలివరీ బాయ్ కన్నా తక్కువ పోల్చి మాట్లాడడం వీరి బుద్ధిలేని తరానికి నిదర్శనం, అలాగనే లక్ష్మీపార్వతి ఎమ్మెల్యేగా గాని, జడ్పిటిసి గ గాని, మండల అధ్యక్షురాలుగా గాని కనీసం వార్డు మెంబర్గా కూడా గెలవలేనటువంటి నీవు చంద్రబాబు ని,లోకేష్ ని విమర్శించితే ఎవరూ ఊరుకోరు లోకేష్ బాబు చదువులు గురించి ఆయన పనితనాన్ని గురించి విమర్శించే స్థాయి నీది కాదు లోకేష్ బాబు మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో బిఎస్సి, అలాగే ఎంబీఏ చేశాడని మీకు తెలియదా? మీ నాయకులు నీవు ఏమాత్రం చదివి వెలగబెట్టారు ఏంటి? 70 సంవత్సరాలు వయసు పైబడినటువంటి నీవు ఎవరితో ఎలా మాట్లాడాలో తెలియదా నీ వయసును బట్టి, ఆడబిడ్డవని, వారు ఏమి మాట్లాడలేదు అనుకుని నీ ఇష్టానుసారంగా పదేపదే ఒరేయ్, ఒరేయ్ అంటూ మాట్లాడేస్తున్నావు నీకేమైనా బుర్ర బుద్ధి పని చేస్తుందా? కాటికి కాళ్లు చాపుకునే వయసు వచ్చింది పదిమందిలో గౌరవం సంపాదించుకునేది నేర్చుకో సస్తే నీ గురించి పదిమంది గొప్పగా అనుకునేటట్టు ప్రవర్తించు. ఎట్లా పడితే అట్లా మాట్లాడడం సభ్యత కాదు మరోసారి ఇలాంటి పదజాలాలు ఉపయోగించి మాట్లాడితే తిరిగి నిన్ను మాట్లాడాల్సిన పరిస్థితి వస్తుంది అంతవరకు తెచ్చుకోకూడదని మేము ఆశిస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ రాజు, క్లస్టర్ మౌల, సీనియర్ నాయకులు నీలకంఠయ్య, సెట్టిగుంట ఎక్స్ సర్పంచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.2023/87888
శుక్రవారం17 జులై 2026

## జాప్ జిల్లా అధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి నియామకం



**అనంతపురం సంక్షేమం, జూలై 16,(రిపబ్లిక్ న్యూస్):** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్, 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' జిల్లా బ్యూరో ఇన్‌ఛార్జ్ సిపి. వేణుగోపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జాప్ రాష్ట్ర అధ్యక్షుడు పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి యుగంధర్ రెడ్డి గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

**మూడు దశాబ్దాల జర్నలిజం ప్రస్థానం**

2001లో 'ప్రజాశక్తి' దినపత్రికతో జర్నలిజం ప్రస్థానాన్ని ప్రారంభించిన సీపీ వేణుగోపాల్ రెడ్డి, సుదీర్ఘ కాలంగా వివిధ ప్రతిష్టాత్మక సంస్థలలో కీలక బాధ్యతలు నిర్వహించారు. 'సూర్య' దినపత్రిక హైదరాబాద్ ఎడిషన్‌లో హైదరాబాద్ సిటీ క్రైమ్ స్టాఫ్ రిపోర్టర్‌గా, స్టేట్ బ్యూరో లో తెలుగుదేశం, ప్రజారాజ్యం పార్టీల స్టాఫ్ రిపోర్టర్‌గా, ' స్టూడియో ఎన్ న్యూస్ ఛానెల్ కు ' అనంతపురం జిల్లా ప్రతినిధిగా పనిచేశారు. ఆ తర్వాత 2014 నుంచి 'ఆంధ్రభూమి' బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా, కొద్ది కాలం ఉమ్మడి అనంతపురం జిల్లా విశాలాంధ్ర బ్యూరో ఇంచార్జి గా 2019 నుంచి 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' జిల్లా కరస్పాండెంట్‌గా సేవలు అందిస్తున్నారు. ఆయన ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కూడా పని చేశారు. జర్నలిజం రంగంలో ఆయనకున్న అనుభవం, నైపుణ్యం జిల్లాలోని పాత్రికేయులకు ఎంతో దోహదపడతాయని భావించిన జాప్ రాష్ట్ర కార్యవర్గం ఆయనను ఈ పదవికి ఎంపిక చేసింది.

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం : వేణుగోపాల్ రెడ్డి**

తన నియామకంపై సీపీ వేణుగోపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లాలో జాప్ యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని, పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

# ఈ నెల 19న ఇండస్ ఆస్పత్రి ప్రారంభోత్సవం

### డాక్టర్లు మదన్ కుమార్ రెడ్డి, స్నేహ రెడ్డి






**అనంతపురం ప్రతినిధి, జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆధునిక ఆర్థోపెడిక్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఇండస్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభిస్తున్నట్లు సీఈఓ డాక్టర్ స్నేహ రెడ్డి తెలిపారు. బళ్లారి రోడ్డులో టీవీఎస్ షోరూం పక్కన నిర్మించిన ఈ ఆస్పత్రి ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇంటర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరుకానున్నారని తెలిపారు. గౌరవ అతిథులుగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితరులు హాజరుకానున్నారు. అందులో భాగంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ బి దేవి పాల్గొననున్నారన్నారు. గురువారం ఇండస్ ఆసుపత్రిలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**ఎముకలు, కీళ్లు, వెన్నెముక, అన్ని రకాల వైద్య సేవలు**

ఈ సందర్భంగా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎద్దుల శివారెడ్డి, డాక్టర్ ఎం అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఇండస్ ఆసుపత్రిలో మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు, అత్యాధునిక సాంకేతికతతో అనంతపురంలోనే అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. మదన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండస్ ఆసుపత్రిని ఘనంగా ప్రారంభించనున్నారు. ఎముకలు, కీళ్లు, వెన్నెముక, సంబంధిత అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆస్పత్రిలో ఆర్థ్రోస్కోపీ, ఫ్రాక్చర్ మేనేజ్‌మెంట్, ట్రామా కేర్, ఫిజియోథెరపీ, డిజిటల్ నిర్ధారణ సేవలు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రైవేటు ఆస్పత్రులతో పోలిస్తే అతి తక్కువ ఖర్చుతోనే శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన వైద్య సేవలు పొందాలని వారు కోరారు.

ఈ సందర్భంగా ప్రజలు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆసుపత్రి నిర్వాహకులు కోరారు.

# వార్డెన్లు విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

**మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మిరెడ్డి**



**అనంతపురం / కళ్యాణదుర్గం, జూలై 16,(రిపబ్లిక్ న్యూస్):** వార్డన్లు వసతి గృహాలలోని విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం, ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని, ప్రభుత్వ బాలికల వసతి గృహము కళ్యాణదుర్గం నెంబర్-2 ను ఆకస్మిక తనిఖీ చేశారు.

**శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలి**

ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వసతి గృహాలలో టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని మరియు పరిసరాలను ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు.

**చదువులో ప్రతిభ కనబరచి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి**

ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎస్ఓ శోభారాణి, ఐసిడిఎస్ పిడి సాహిదా బేగం, పౌరసరఫరాల డిఎం రమేష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాజేశ్వరమ్మ, బీసీ వెల్ఫేర్ డిడి కుశుబు కొరారి, ఫుడ్ సేఫ్టీ అధికారి తస్లీమ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి రథ నిర్మాణానికి రూ.5,116 విరాళం

### ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి



**అనంతపురం సంక్షేమం, జూలై 16,( రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం నగరం బోయవీధిలోని శ్రీ కుంటెమ్మ దేవి ఆలయంలో రథ నిర్మాణానికి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5,116 నగదు విరాళం అందజేశారు. ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యుడు కల్లమడి రవీంద్రనాథ్, ఆయన సతీమణి రమాదేవి తమ మనవరాలు ఆశ పుట్టినరోజు సందర్భంగా ఆలయానికి రూ.5,116 నగదు, 20 రకాల నిత్యావసర వస్తువులు సమర్పించారు. అలాగే అమ్మవారికి చీర, గాజులు, పసుపు, కుంకుమలను అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆలయాల అభివృద్ధికి సహకరించడం పుణ్యకార్యాలే:** ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ దేవుడికి చేసే సేవ సమాజ శ్రేయస్సుకు దోహదపడుతుందని అన్నారు. పేదలకు చేయూత ఇవ్వడం, ఆలయాల అభివృద్ధికి సహకరించడం రెండూ సమానమైన పుణ్యకార్యాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేర అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు నాగరత్నమ్మ, శ్రీరాములు ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో రాపిడో షెల్టర్ ప్రారంభం

**రాపిడో జోనల్ మేనేజర్ రాజీవ్ నాయుడు**










**అనంతపురం, జూలై 16,( రిపబ్లిక్ న్యూస్):** రైల్వే ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రవాణా సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అనంతపురం రైల్వే స్టేషన్‌లో రాపిడో షెల్టర్‌ను గురువారం ప్రారంభించారు. రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్ కుమార్, ఆర్‌పీఎఫ్ సీఐ సుధాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై షెల్టర్‌ను ప్రారంభించి సేవలను ప్రారంభించారు.

**ప్రయాణికులకు ప్రత్యేక పికప్ పాయింట్ ఏర్పాటు**

రైల్వే స్టేషన్‌కు నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో స్టేషన్ బయట వాహనాల కోసం వేచి ఉండే ఇబ్బందులను తగ్గించేందుకు ఈ షెల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు రాపిడో ప్రతినిధులు తెలిపారు. స్టేషన్‌కు చేరుకున్న వెంటనే ప్రయాణికులు రాపిడో సేవలను సులభంగా వినియోగించుకునేలా ప్రత్యేక పికప్ పాయింట్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.

**అందుబాటు ధరల్లో గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం**

ఈ సందర్భంగా రాపిడో జోనల్ మేనేజర్ రాజీవ్ నాయుడు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 15 రైల్వే స్టేషన్లలో రాపిడో షెల్టర్లను ఏర్పాటు చేసి ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. అనంతపురంలో కూడా ఈ సేవలు ప్రజలకు మరింత ఉపయోగపడతాయని, ప్రయాణికులు తక్కువ సమయంలో, అందుబాటు ధరల్లో తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

**ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం**

తిరుపతి జోనల్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ సహకారంతో ఈ షెల్టర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. అనంతపురం మేనేజర్ శంకర్ మాట్లాడుతూ రాపిడో సేవలను మరింత విస్తరించేందుకు డ్రైవర్లకు అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రయాణికులకు మర్యాదపూర్వక సేవలు అందించడంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో రాపిడో డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, రైల్వే ప్రయాణికులు పాల్గొన్నారు. షెల్టర్ ప్రారంభంతో రైల్వే స్టేషన్‌కు వచ్చే, వెళ్లే ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు మరింత సులభతరం అవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ అంతిమ లక్ష్యం - బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం





**నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 16 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** నారాయణఖేడ్ నియోజకవర్గ బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షులు అనుముల తుకారం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గొల్ల సతీష్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గొల్ల సతీష్ మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యతతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే, ఛత్రపతి సాహు మహారాజ్, మాన్యశ్రీ కాన్షీరాం ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి బీఎస్పీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అధ్యక్షులు అనుముల తుకారం మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో నీలి జెండాను మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, బహుజనుల ఆత్మగౌరవమే బీఎస్పీ లక్ష్యమని, ప్రతి కార్యకర్త పార్టీ విస్తరణ కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బోర్గి భీమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, ఇంచార్జ్ మలికి దొడ్డి పండరి ఉపాధ్యక్షులు కాశయ్య, జిల్లా కార్యదర్శి సాయిలు, నిజాంపేట్ మండల అధ్యక్షులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకుప్పం మండలం పరిధిలో గాంధీనగర్ గ్రామంలో పోలీస్ శాఖ గ్రామసభ







**రామకుప్పం మండలం రిపబ్లిక్ న్యూస్ జూలై...16** రామకుప్పం మండలం పరిధిలో గాంధీనగర్ గ్రామంలో ఈరోజు 9 గంటలకు పోలీస్ శాఖ గ్రామసభ జరిగింది ఆ సభలో కుప్పం నియోజకవర్గం డి.ఎస్.పి పా రా త సారధి కుప్పం సీఐ మల్లేష్ యాదవ్ రామకుప్పం మండలం సబ్ ఇన్స్పెక్టర్ వెంకట మోహన్ వారి అనుమతిలో గ్రామసభ జరిగినది మా గ్రామంలో ఈరోజు మహిళలపై దాడులు ఎక్కడైనా జరిగితే తప్పనిసరి కఠిన చర్యలు తప్పవు. అదేవిధంగా గ్రామాల్లో స్కూల్ దగ్గర మొత్తం పదార్థాలు వాడి కాంపౌండ్ పై కూర్చొని డ్రగ్స్ గంజాయి తాగేసి చెడ్డ అలవాట్లు ప్రకారం దేవస్థానం దగ్గర స్కూలు దగ్గర ఎక్కడైనా జరిగితే ప్రత్యేకంగా పోలీస్ వారికి ఇంటర్నేషన్ గ్రామస్తులు ఎవరైనా కానీ తెలియజేయవచ్చు అదేవిధంగా మా గ్రామంలో ఎక్కడైనా ఏ నేరాలైనా జరిగితే కుప్పం డి.ఎస్.పి ఫిర్యాది చేయవచ్చు ఈ గ్రామంలో గ్రామ సభ జరిగింది గ్రామస్తులు అందరూ వచ్చి చాలా చక్కగా జయప్రదం చేశారు ప్రజలకు కూడా పోలీస్ వారు చాలా చక్కగా చెప్పారు ఇందులో గ్రామ పెద్దలు వాహనం శ్రీరాములు ధర్మకర్త బద్రీనాథ్ సంఘమిత్ర నాగరాజు హాస్పటల్ సిబ్బంది అందరూ కూడా చాలా బాగా జయప్రదం చేశారు అదేవిధంగా ఎక్కడైనా యూత్ డ్రగ్స్ కానీ గంజాయి కానీ తాగేసి రోడ్లపై తిరిగితే ఫోటోలతో సమైె పోలీస్ వారికి తెలియజేయవలసినదిగా కోరుచున్నాం

## మెదక్ కు హీరో మంచు విష్ణు రాక



**మెదక్ జిల్లా ప్రతినిధి**
**జులై 16 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మెదక్ జిల్లా కలెక్టర్‌జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా టూరిజం శాఖ అధికారుల ఆహ్వానశీ మేరకు 18-07-2026 శనివారం ఏడుపాయల వన దుర్గ మాతను, మెదక్ ఖిల్లా ను, చర్చిని హీరో మంచు విష్ణు సందర్శిస్తారని అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా టూరిజం శాఖ అధికారి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మెగా పీటీఎం ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

**జూలై 24న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 4వ మెగా పీటీఎం నిర్వహణ**

**తల్లికి వందనం సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):**
ఈ నెల 24న నిర్వహించనున్న నాలుగో మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ (పీటీఎం)ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మెగా పీటీఎంపై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాత్రమే మెగా పీటీఎంను నిర్వహించాలని, కార్యక్రమంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్యం, పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పిల్లల ద్వారా స్థానికంగా లభించే పర్యావరణహిత సామగ్రితో ఆహ్వాన పత్రికలు తయారు చేసి తల్లిదండ్రులకు అందించాలని సూచించారు. గతంలో ఎక్కువగా తల్లులే హాజరైన నేపథ్యంలో ఈసారి తండ్రులు కూడా తప్పనిసరిగా పాల్గొనేలా ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఇద్దరూ కలిసి హాజరయ్యేలా అవగాహన కల్పించాలని తెలిపారు. మెగా పీటీఎంపై అన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

**తల్లికి వందనం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**
'తల్లికి వందనం' పథకానికి సంబంధించిన ఆధార్ అనుసంధానం, ఎన్‌పీసీఐ ఇన్‌యాక్టివేషన్, బ్యాంకు ఖాతా – ఫోన్ నంబర్ లింకేజీ, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 76 ప్రత్యేక ఆధార్ కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఎంఈఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో సుమారు 2,900 పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమయ్యే నేపథ్యంలో అర్హులందరికీ ఒకేసారి ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లీప్ యాప్ వినియోగం తప్పనిసరి**
ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల పర్యవేక్షణ తదితర వివరాలు లీప్ యాప్ ఆధారంగానే సమీక్షించబడుతున్నందున యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మెగా పీటీఎం నాటికి ప్రతి తల్లిదండ్రి మొబైల్‌లో లీప్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు, మధ్యాహ్న భోజన సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**హెల్త్ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులు సిద్ధం చేయాలి**
విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో పాటు హెల్త్ కార్డులను కూడా అందించాలని, ఇంకా పూర్తి కాని ఆరోగ్య పరీక్షలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమన్వయం చేసి పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈసారి మెగా పీటీఎంలో రంగవల్లుల పోటీలు, క్రీడా పోటీలు, పునాది అక్షరాస్యత–సంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్)పై అవగాహన, ఐఎఫ్‌పీ ప్యానెళ్ల పనితీరు పరిశీలన, విద్యార్థుల కిట్ల పంపిణీ, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

**పాఠశాల అభివృద్ధి, పరిశుభ్రతపై దృష్టి**
పాఠశాల అభివృద్ధి పనుల పురోగతిని ఫొటోలతో సహా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపించాలని, కొనసాగుతున్న మోడల్ పనులను అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం విడుదల చేసే ఏకరీతి మెనూనే అమలు చేయాలని, రాయలసీమ ప్రాంతీయ రుచులకు అనుగుణంగా రూపొందించిన మెనూను పాటించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వంటశాలలు, వరండాలను డీప్ క్లీనింగ్ చేసి ఈగలు, అపరిశుభ్రత లేకుండా చూడాలని ఆదేశించారు.

**గ్రీన్ పాస్‌పోర్ట్, డోనర్ యాప్‌పై ప్రత్యేక దృష్టి**
పాఠశాలల్లో నాటిన మొక్కలకు సంబంధించిన గ్రీన్ పాస్‌పోర్ట్ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని సూచించారు. పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల సహకారం పెంచేందుకు డోనర్ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, మౌలిక సదుపాయాలకు సంబంధించిన విరాళాల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. జూలై 24న ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మెగా పీటీఎంలో తల్లిదండ్రులకు స్వాగతం, లీప్, డోనర్ యాప్‌ల కోసం హెల్ప్‌డెస్క్‌లు, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల వ్యక్తిగత సమావేశాలు, విద్యార్థుల ప్రగతి, ప్రవర్తన, ఎఫ్ఎల్ఎన్ అంశాలపై చర్చలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యా సామగ్రి ప్రదర్శన, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, లీప్ యాప్ ప్రదర్శన, డోనర్ యాప్ నమోదు, ముఖ్య అతిథుల సందేశాలు, ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద భోజన వడ్డనతో కార్యక్రమాన్ని ముగించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించి, విద్యార్థుల అభ్యాస నాణ్యతతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

# రాయలసీమకు లైఫ్‌లైన్ హంద్రీనీవా

**అదనపు జలాలే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ -ఈనెల 19న హంద్రీనీవా పనులు పరిశీలన**

**ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి**







**అనంతపురం సంక్షేమం, జూలై 16,( రిపబ్లిక్ న్యూస్ ):**
కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు లైఫ్‌లైన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయలసీమకు అదనపు జలాలే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతల పథకం, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైందన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతతో పాటు మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

**మిగులు జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితులు వచ్చాయి**
ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులను అన్ని జిల్లాల్లో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీలు అధ్యయనం చేసి అదనపు జలాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. వాస్తవానికి హంద్రీనీవా ద్వారా 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల జనాభాకు తాగునీరు అందాల్సి ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో హంద్రీనీవాకు రూపకల్పన చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండ వద్ద 40 టీఎంసీలకు శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత 1999లో ఆత్మకూరు వద్ద 5 టీఎంసీలకు కుదించిన విషయాన్ని గుర్తు చేశారు. 2004 వరకు హంద్రీనీవా పనులు ముందుకు సాగలేదని, వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక 2005లో 5 టీఎంసీల జీవో రద్దు చేసి 40 టీఎంసీల సామర్థ్యంతో పనులు శరవేగంగా చేపట్టారని తెలిపారు. దాని ఫలితంగానే 2012లో కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా జీడిపల్లికి వచ్చాయని అన్నారు. చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగానే నికర జలాలు లేకుండా మిగులు జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3850 కోట్లతో పనులు చేశామని గొప్పలు చెబుతున్నారని, కానీ అనుకున్న మేరకు నీళ్లు రాలేదన్నారు. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీళ్లు తరలిస్తుండడం వల్ల సీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవాను 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టి టెండర్లు కూడా పూర్తి చేశామన్నారు. ఆలోగా ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో మళ్లీ చంద్రబాబు 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారన్నారు. తక్కువ సమయంలోనే 51 టీఎంసీలు తెచ్చామని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవ పరిస్థితి అలా లేదని తెలిపారు. నిజంగా 3850 క్యూసెక్కులు వచ్చి ఉంటే 170 రోజుల్లోనే 51 టీఎంసీలు వస్తాయని, మరి 242 రోజులు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. పైగా హంద్రీనీవా ప్రధాన కాలువను కుదించి బ్రాంచ్ కెనాళ్లను పెంచడం గతంలో ఎక్కడా జరగలేదని తెలిపారు. హంద్రీనీవా లైనింగ్ పనుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయినట్లు చెప్పారు. హంద్రీనీవా పనుల విషయంలో అంచనాలు పెరగడం తప్పితే ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. ఈ క్రమంలోనే ఈనెల 19వ తేదీన హంద్రీనీవా పనులను కూడేరు మండలం చోళసముద్రం వద్ద పరిశీలించనున్నట్లు చెప్పారు. ఇదే తరహాలో గ్రేటర్ రాయలసీమ వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిశీలన ఉంటుందన్నారు.

**హంద్రీనీవా కెపాసిటీని పెంచాల్సిన అవసరం**
మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తీసుకురావడం వల్లే రాయలసీమకు మేలు జరుగుతుందన్నారు. హంద్రీనీవా కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా శ్రేయస్సు గురించి ఆలోచించాలని కోరారు. గ్రేటర్ రాయలసీమ నీటి ప్రాజెక్టులు, రాయలసీమ లిఫ్ట్ కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు.

**40 టీఎంసీల సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు కుదించారు**
మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ఆల్మట్టి, అప్పర్ భద్ర, తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల కారణంగా రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా విషయంలో ఆదిలోనే గొంతునొక్కే ప్రయత్నాలను గతంలో చంద్రబాబు చేశారని, అందులో భాగంగానే 40 టీఎంసీల సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు కుదించారని గుర్తు చేశారు. హంద్రీనీవా నీళ్లు కుప్పంకు వెళ్లకపోతే అసలు ఈ ప్రాజెక్టు గురించే చంద్రబాబు ఆలోచన చేసేవారు కాదన్నారు. ఈనెల 19వ తేదీన చోళసముద్రం సమీపంలో హంద్రీనీవా కాలువను పరిశీలించి ఆ ప్రాంత రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు.

# ఇంద్రకీలాద్రిపై ఆషాడ శోభ

**దుర్గమ్మకు సారె సమర్పించిన కలెక్టర్ దంపతులు**



**విజయవాడ,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):**
ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలోని శ్రీ కనకదుర్గమ్మ వారిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ సారె సమర్పణ ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ దంపతులు ఇంద్రకీలాద్రికి విచ్చేసి అమ్మవారికి సంప్రదాయబద్ధంగా ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారిని అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆషాడ సార సమర్పించిన కలెక్టర్ దంపతులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు ప్రసాదాలు సమర్పించారు. ఆషాఢ మాస ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రిలో భక్తుల సందడి కొనసాగుతుండగా, దేవస్థానం అధికారులు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.

# తెలంగాణలో ఆషాఢ బోనాల సందడి

**ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు**



**హైదరాబాద్,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక విశ్వాసానికి అద్దం పట్టే ఈ వేడుకల ప్రారంభం సందర్భంగా నగర ప్రజలకు, భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సామాజిక ఐక్యతకు ప్రతీక అని కొనియాడిన ఆయన.. భక్తుల నమ్మకాలకు, సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.20 కోట్ల నిధులను కేటాయించిందని గుర్తుచేశారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. త్సవాల నిర్వహణలో భాగంగా దేవాలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, నిరంతరాయ విద్యుత్, వైద్య సేవలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, కట్టుదిట్టమైన భద్రత, అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వేలాది ఆలయాల్లో భక్తుల రద్దీని తట్టుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారిక పర్యవేక్షణలో నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ బోనాల జాతరను విజయవంతం చేసేందుకు సర్వం సిద్ధమైంది.

# సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై ఆందోళన

**అతడిని కాపాడాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశం**



**న్యూఢిల్లీ,జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):**
పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అతడి ఆరోగ్యాన్ని కాపాడాలని ఆదేశించింది. రెండు వారాలకుపైగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. దాంతో దిల్లీ హైకోర్టు జోక్యం చేసుకుంది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వ వైద్యుడి పర్యవేక్షణలో ఎటువంటి వైద్య చికిత్సలైనా అందించాలని గురువారం కేంద్రాన్ని ఆదేశించింది. ప్రతిపౌరుడి ప్రాణం అమూల్యమైంది. అలాంటి ప్రాణాలు కాపాడటానికి ప్రభుత్వాలు అన్ని ప్రయత్నాలు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. మరో 48 గంటలు ఈ నిరాహారదీక్ష ఇలాగే కొనసాగితే 59 ఏళ్ల వాంగ్‌చుక్ ప్రాణాలకు ప్రమాదం వాటిల్లొచ్చంటూ బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వాంగ్‌చుక్ గురించి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేసిన పిటిషనర్.. ఆయనకు బలవంతంగా ఆహారం అందించేలా ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు.. తాజా ఆదేశాలు జారీ చేసింది. 19 రోజులుగా వాంగ్‌చుక్ దీక్ష చేస్తున్నారు. ఇన్ని రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో ఆయన 9 కేజీల వరకు బరువు తగ్గారని వైద్యనిపుణులు చెప్తున్నారు. తాజాగా తన మద్దతుదారులను ఉద్దేశించి ఆయన ఒక వీడియో విడుదల చేశారు. నా ఆరోగ్యం క్షీణించిన మాట వాస్తవమే. కానీ అత్యంత ప్రమాదకర స్థితికేం దిగజారలేదు. నిరాహార దీక్ష విరమించాలని నన్ను అడగడానికి బదులు జులై 20న 'చలో సంసద్' పేరిట పార్లమెంట్ వరకు నిర్వహించే శాంతియుత మార్చ్‌లో భాగం కావాలని మద్దతుదారులను ఆయన కోరారు.

# రమణమూర్తి పై దాడిని ఖండించాలి

## దాడికి పాల్పడ్డ మతోన్మాది కశ్యప్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి జులై 16 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని మహనీయులు విగ్రహాల ముందు ప్లే కార్డ్స్ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య దుర్గాప్రసాద్ లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ ,బాబు జగ్జీవన్ రామ్ సమతా సంఘం జిల్లా కార్యదర్శి వేణుగోపాల్,స్వేరో జిల్లా నాయకులు బి బి పేట్ రాజు లు మాట్లాడుతూజై భారత్, హిందూస్ ఫర్ ప్లూరాలిటీ & ఈక్వాలిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయవిహారం రమణమూర్తి గారిపై దాడి చేసిన మతోన్మాది కశ్యప్ రెడ్డి ని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు ఈ దాడిని ప్రజలు ప్రజాస్వామికవాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు మంగళవారం నాడు బి ఆర్ కే టివి డిబేట్ లైవ్ లో రమణ మూర్తి తమ సమయం వచ్చినప్పుడు లైవ్ డిబేట్లోని అంశంపై కొన్ని ఫోటోలు చూపిస్తూ మాట్లాడటం జరిగిందని సమాధానం చెప్పే ధైర్యం లేక, అవగాహన లేక మతోన్మాది కశ్యపరెడ్డి రమణమూర్తి పై చెప్పుతో దాడి



చేశాడని అన్నారు శ్రీకృష్ణ భగవానుడి తల స్థానంలో మోడీ తల పెట్టడం అమానుషం, హిందువుల మనోభావాలు దెబ్బతీయొద్దు అని అలా పెట్టిన ఫొటో చూపిస్తూ రమణమూర్తి గారు మాట్లాడటమే నేరమయ్యిందా? అని ప్రశ్నించారు.ఈ ఆరెస్సెస్, బిజెపి వాళ్లకు దేవుడి కంటే మోడీ ఎక్కువయ్యాడా? దేవుడిని ఎందుకు అవమానించారు? ఇది తప్పని మాట్లాడినందుకు దాడి చేశారని చెప్పారు సమాజంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, హిందూ, ముస్లిం మత సామరస్యానికి అహర్నిశలు పని చేస్తున్న రమణమూర్తిని సైద్ధాంతికంగా ఎదుర్కోలేకనే కుట్రపూరితంగా, ముందస్తు




ప్రణాళిక ప్రకారమే దాడి చేశాడనీ విమర్శించారు. మతోన్మాదులను ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు ఈ దాడులను ప్రజలు ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని అన్నారు కాశ్యప్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి సేన జిల్లా అధ్యక్షులు బంగారు కృష్ణ బి సి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దేవదాస్ సామాజిక ఉద్యమ నాయకులు బసవరాజ్ అనిల్ బౌద్ధ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ జై భారత్ జిల్లా నాయకులు దప్పు ప్రభాకర్ మచ్కురి ప్రసాద్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మెదక్ లో పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు ప్రణాళికలు

**టూరిజం కన్సల్టెంట్ శవంతి గుప్తా భువన్**

**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 16 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా గారి ఆదేశానుసారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధి చేయడంలో భాగంగా బుధవారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ప్రముఖ టూరిజం, పర్యాటక విభాగం కన్సల్టెంట్ శవంతి గుప్తా, భువన్ సందర్శించారు.మెదక్ జిల్లాను టూరిస్ట్ హబ్‌గా అభివృద్ధి చేయడం,జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటిరోజు జిల్లాలోని నర్సాపూర్ అర్బన్ పార్క్, పార్క్ కాటేజీలు, వెంకట్రావుపేట కోట, మెదక్ ఖిల్లా ప్రాంతాలను సందర్శించడం జరిగింది. జిల్లాలోగల అనేక చారిత్రక ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా (టూరిస్ట్ హబ్‌లుగా) తీర్చిదిద్దేందుకు టూరిజం కన్సల్టెంట్ అధికారులు శవంతి గుప్తా, భువన్ లు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు ఆయా ప్రాంతాల్లో ఉన్న సహజ వనరులు, చారిత్రక విశిష్టత, పర్యాటకులకు అందుబాటులో ఉన్న మౌలిక



వసతులతో పాటు మరింత అభివృద్ధి చేయాల్సిన అంశాలను వారు పరిశీలించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రదేశాల సుందరీకరణ, వాకింగ్ ట్రాక్‌లు, వీక్షణ స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, దిశా సూచిక బోర్డులు, విద్యుత్ వెలుగులు, పిల్లల వినోద సదుపాయాలు, భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.నర్సాపూర్ అర్బన్ పార్క్ మరియు పార్క్ కాటేజీలను కుటుంబ పర్యాటకానికి, వివాహ, వినోద కార్యక్రమాలకు అనువుగా అభివృద్ధి చేయడంతో పాటు, వెంకట్రావుపేట కోట, మెదక్ ఖిల్లా చారిత్రక ప్రాధాన్యతను దేశ విదేశాల పర్యాటకులకు చేరువ చేసే విధంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను



రూపొందించాలని జిల్లా టూరిజం శాఖ వారికి సూచించడం జరిగింది.జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, స్థానిక కళలు, సంస్కృతి, హస్తకళలు, చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మెదక్ జిల్లాను తెలంగాణలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.
ఈ పరిశీలనలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, ఇ.డి.యం. సందీప్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్. అధికారులు, పర్యాటక శాఖ ప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# లోకియా నాయక్, మంగత్య నాయక్ తండాలలో బంజారా సీతలా పండుగ లో పాల్గొన్న మాజీ జిల్లాజెడ్పిచైర్పర్సన్ దావసంత సురేష్, కాట్కామ్ రవీందర్

**రాయికల్ పట్టణం జూలై,16 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్ల రాయికల్ మండలం లోక్య నాయక్ తండా మరియు మంగత్య నాయక్ తండా లో బంజారా సీత్లా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్
ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ...
గిరిజన లంబాడిలు తరతరాలుగా ఆనవాయితీగా జరుపుకునే తొలి పండుగ అయిన "సీత్లా పండుగ" నందు తండాలలో గడప గడప నుండి ప్రత్యేక నైవేద్యం తయారు చేసి 7 గురు అక్కా చెల్లెళ్ళు అయినటువంటి సీత్లా భవాని, మారమ్మ భవాని, తుల్జా భవాని, హింగ్లా భవాని, కేంఖాలి భవాని, మంత్రాలి భవాని, ద్వాలంగర్ భవాని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అని అన్నారు. ఈ పండుగ ప్రధాన ఉద్దేశ్యం వర్షాలు ఎక్కువగా కురిసి పంటలు బాగా సమృద్ధిగా పండాలని, పశువులు మరియు ప్రజలు అందరూ క్షేమంగా ఉండాలని ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా గిరిజన లంబాడీలు నిర్వహిస్తారని అన్నారు. తండాలను గ్రామ పంచాయతీ చేసిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు. బిఆర్ఎస్



హయంలో గిరిజనులకు 6% నుండి 10 % వరకు రిజర్వేషన్ పెంచమని అన్నారు. మళ్లీ కేసీఆర్ గారు వస్తేనే గిరిజనులు జీవితాలు బాగుపడతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి సాయికుమార్ సర్పంచ్ తిరుపతి నాయక్ మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు నాయకులు గిరిజన శక్తి జిల్లా నాయకులు సంతోష్ నాయక్, శంకర్ నాయక్ దీ=వా సీనియర్ నాయకులు రామాపతి రావు,సంతోష్ రావు, రాజేందర్ గౌడ్,ప్రతాప్ రెడ్డి, సాగర్ రావు,గంగన్న,



రాంప్రసాద్, సుధాకర్, భూక్యా రమేష్, భూక్యా భాస్కర్, భానోత్ గంగమణి, అర్జున్ మాలవత్, హరిదాసు నాయక్,పాలత్య మంగీలాల్ నాయక్, యువతి యువకులు మహిళలు బంజారా నాయకులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ అంతిమ లక్ష్యం

## బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం






**నారాయణఖేడ్ జులై 16 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
: నారాయణఖేడ్ నియోజకవర్గ బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షులు అనుముల తుకారం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గొల్ల సతీష్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా గొల్ల సతీష్ మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యతతోనే బహుజన రాజ్యాధికారం సాధ్యమని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, మాన్యశ్రీ కాన్షీరాం ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి బీఎస్పీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గ అధ్యక్షులు అనుముల తుకారం మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో నీలి జెండాను మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం,



బహుజనుల ఆత్మగౌరవమే బీఎస్పీ లక్ష్యమని, ప్రతి కార్యకర్త పార్టీ విస్తరణ కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బోర్గి భీమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, ఇంచార్జ్ మలికి దొడ్డి పండరి ఉపాధ్యక్షులు కాశయ్య, జిల్లా కార్యదర్శి సాయిలు, నిజాంపేట్ మండల అధ్యక్షులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వానికి ప్రతిరూపం మన రక్తదాతలు

## జగిత్యాల చింత సుదీర్

## డెలివరి సమయం లో వెంటనే రక్తదానం

**రాయికల్ పట్టణం జూలై,16 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం మత శిశు హాస్పిటల్ లో బొంతల జల రంగపేట్ అనే పెషేంట్ కి డెలివరి నిమిత్తం బి పాజిటివ్ రక్తదాత కావాలని చింత సుదీర్ కి చరవాణి ద్వారా సమాచారం అందించిన వెంటనే తమ తోటి డోనర్ అయినా శివ మంచినీళ్ల బావి జగిత్యాల కి సమాచారం అందిన వెంటనే స్పందించి తన అమూల్యమయినా బి పాజిటివ్ రక్తాన్ని దానం చేసి తన మానవత్వం చాటుకున్నారు,వెంటనే వచ్చి రక్తదానం చేసిన శివ మంచినీళ్ల బావి జగిత్యాల,కి చింత సుదీర్ తరపున పెషేంట్ బొంతల జల రంగపేట్ తరపున రక్తనిది స్టాఫ్ డాక్టర్, జగిత్యాల జిల్లా రక్తదాతల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుకార్యక్రమం అనంతరం చింత సుదీర్ మాట్లాడుతూ ప్రతి 18సం నిండిన యువత 65సం వరకు రక్తదానన్ని ప్రోత్సహించాలని ప్రతి ఇంటిలో రక్తదాత ఉండాలని ఏ సమయం లో అయినా మనం రక్తదాననికి సిద్ధంగా ఉండాలని కోరారు.




# కట్టాపూర్ నుండి అత్యధికంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలకు ఎంపికయినా విద్యార్థులు

**రాయికల్ పట్టణం జులై,16( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్న భోజన వసుతులపై తనిఖీలు చేయడం జరిగింది అలాగే మధ్యాహ్నం భోజనం కూడా అక్కడే చేసి వంటలను పరిశీలించడం జరిగింది. కట్కాపూర్ గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా పేరెంట్స్ జాగ్రత్త వహించాల్సిందిగా కోరడం జరిగింది తెలంగాణ చరిత్రలోని ఏ గ్రామంలో రానన్ని గురుకులం సీట్లు మరి కట్కాపూర్ గ్రామంలో రావడం గ్రామానికి ఎంతో గౌరవంగా ఉందని మాట్లాడడం జరిగింది ఇటువంటి గ్రామం నుండి ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపించినట్లయితే ప్రభుత్వం నుండి



వచ్చేటువంటి సంక్షేమ పథకాలు రద్దు చేయబడతాయని చెప్పడం జరిగింది అదేవిధంగా పంపియొద్దని పేరెంట్స్ ను కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కట్కాపూర్ గ్రామ సర్పంచ్ రాయికల్ మాజీ ఎంపీపీ వడాల పూర్ణిమ తిరుపతి కార్యదర్శి రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు పేరెంట్స్ పిల్లలు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రాయికల్ మునిసిపాలిటీలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్ నాగార్జున



**రాయికల్ పట్టణం జూలై,16( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఎమ్మార్వో నాగార్జున పరిశీలించారు ఈ సందర్భంగా ప్రక్రియ నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. పత్రాల పరిశీలనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అర్హుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో రెవెన్యూ అధికారులు, బి ఎల్ వోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అల్మాయిపేట్ గ్రామంలో పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి హాజరైన ఉదయ్ బాబు మోహన్





**ఆందోల్ ప్రతినిధి జులై 16 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**అల్మాయిపేట్ గ్రామంలో మహమ్మద్ బాబా కుమారుని పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయ్ బాబు మోహన్ బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆందోల్ కౌన్సిలర్ నాగరత్నం గౌడ్ శేఖర్ ఈ కార్యక్రమం సందర్భంగా మహమ్మద్ బాబా కుమారుడిని ఆశీర్వదిస్తూ వాళ్ళ తాత అయిన మునీరొద్దీన్ ను గుర్తుచేస్తూ తనకు పుట్టు వెంట్రుకలతో మొదలుపెట్టిన కార్యక్రమాన్ని తాను మంచి ఉన్నతమైన స్థానానికి ఎదిగే విధంగా దేవుని ఆశీర్వాదాలు ఉండాలని అల్లా ఆశీస్సులు ఉండాలని ఆ దేవుని సాక్షిగా ఆయన వేడుకున్నారు అదేవిధంగా ఆయన తండ్రి అయిన బాబా భార్య అమ్మ కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా మంచి సంతోషంతో కుటుంబానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆ దేవుడు చల్లగా ఆశీస్సులు అందించాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మైనారిటీ గ్రామ యువ నాయకులు షేక్ గౌస్ నాయకులు ల్యాకత్ అలీ మహ్మద్ ఇమామ్ అలీ మహ్మద్ మేరాజ్ పార్టీలకతీతంగా గ్రామ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# వెలుగోడులో 17న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ



**నంద్యాల బ్యూరో,జులై 16 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా 17వ తేదీన శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు మండలంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగోడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలతో పాటు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వెలుగోడు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విజ్ఞప్తి చేశారు.

# ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి సమగ్ర కార్యాచరణ

## గరిమా గృహం, గృహాలు, రేషన్ కార్డులు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత: కలెక్టర్ డా. ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16)**ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు విద్య, ఉపాధి, గృహ వసతి, ఆరోగ్య సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ కార్యక్రమాల అమలుపై నిర్వహించిన అడ్వైజరీ బోర్డ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారం, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అడ్వైజరీ బోర్డ్‌ను ఏర్పాటు చేసిందన్నారు.ట్రాన్స్‌జెండర్ల కోసం 'గరిమా గృహం' పేరుతో సురక్షిత ఆశ్రయం ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థల్లో ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు ఎలాంటి వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించాలని, అడ్మిషన్ల నిరాకరణ లేదా వివక్షపై ఫిర్యాదులు వస్తే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక కౌన్సిలింగ్ సేవలు అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ట్రాన్స్‌జెండర్ల ఆసక్తికి అనుగుణంగా ఉచిత ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ఉపాధి అవకాశాలు కల్పించేలా ట్రైనింగ్–కమ్–ప్లేస్‌మెంట్ మేళాలు నిర్వహించాలని సూచించారు.ప్రభుత్వ గృహ పథకాల కింద అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు గృహాలు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని, ఇళ్ల మంజూరు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ట్రాన్స్‌జెండర్ ధ్రువీకరణ పత్రాల జారీ వంటి అంశాలను ప్రాధాన్యతతో అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సింగిల్ రేషన్ కార్డుల కోసం అర్హులైన వారు స్వర్ణగ్రామ్‌స్వర్ణవార్డ్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ ప్రక్రియలో గ్రామ/వార్డు సచివాలయ అధికారులు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.ట్రాన్స్‌జెండర్ల స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసి, విజయవంతమైన సంఘాల అనుభవాలను ఇతరులకు ఆదర్శంగా నిలిపేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా, డీఎంహెచ్‌వో విశ్వేశ్వర, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా లెప్రసీ అధికారి డా. భాస్కర్ రాజు, డీసీహెచ్‌ఎస్ డా. జాఫ్రుల్లా, మెప్మా పీడీ శ్రీనివాసులు, డీఎస్‌వో రాజా రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం- క్లీనర్ కాలుపై వెళ్లిన బస్సు






**అవుకు, జూలై 16 రిపబ్లిక్ న్యూస్**
నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో గురువారం చోటుచేసుకున్న ఓ ఘటన బనగానపల్లెకు చెందిన నెహ్రూ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేసిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.
వివరాల్లోకి వెళితే, బనగానపల్లెకు చెందిన నెహ్రూ స్కూల్ బస్సు ప్రతిరోజూ అవుకు పట్టణం నుంచి సుమారు 50 మంది విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్తోంది. గురువారం బస్సులో క్లీనర్‌గా పనిచేస్తున్న నరసింహాచారిపై అదే బస్సు వెళ్లిన ఘటన కలకలం రేపింది. ఈ సంఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాల యాజమాన్యం అర్హత కలిగిన డ్రైవర్, క్లీనర్‌ను నియమించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, బస్సు సిబ్బంది విధులకు హాజరయ్యే ముందు వారి ఆరోగ్య పరిస్థితి, మద్యం సేవించారా లేదా వంటి అంశాలను కూడా పరిశీలించడం లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. అలాగే బస్సు ఫిట్‌నెస్, భద్రతా ప్రమాణాలపై కూడా సరైన పర్యవేక్షణ లేదని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ ఘటనతో విద్యార్థుల భద్రతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించినట్లయితే స్కూల్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.గమనిక: పై కథనం స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన ఆరోపణల ఆధారంగా రూపొందించబడింది. అధికారుల విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి

**డిజిటలీకరణ, ఏఎస్‌డీ జాబితాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సీఈఓ సమీక్ష**

**సకాలంలో పెండింగ్ అంశాల పరిష్కారానికి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**






**నంద్యాల బ్యూరో, జూలై 16(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో 2026 ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. అమరావతి వెలగపూడిలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణలో భాగంగా డిజిటలీకరణ, ఏఎస్‌డీ జాబితాల తయారీ, డీఎస్‌సీఎస్ అనామలీస్ పరిష్కారం, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, బీఎల్‌ఓల పెండింగ్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యలను జిల్లా వారీగా తెలుసుకున్నారు. డీఎస్‌సీఎస్‌కు సంబంధించిన అనామలీస్‌ను వేగంగా పరిష్కరించాలని సూచించారు. బీఎల్‌ఓల వద్ద పెండింగ్‌లో ఉన్న (బుక్ ఎ కాల్ విత్ బిఎల్ఓ), ఇతర పెండింగ్ అంశాలను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ జరగని ఓటర్లను వెంటనే గుర్తించి మ్యాప్ చేయాలని, ఓటర్ల వివరాల్లో ఫోటోలు స్పష్టంగా లేకపోయినా లేదా పాత ఫోటోలు ఉన్నా వాటి స్థానంలో తాజా కలర్ ఫోటోలను అప్‌డేట్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియపై ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో బీఎల్‌ఓల వద్ద ఉన్న పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. డీఎస్–సీఎస్‌కు సంబంధించిన అనామలీస్ సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల నమోదు అధికారులు ( ఈఆర్ఓఎస్), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏ ఈ ఆర్ ఓ ఎస్), బీఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. మ్యాపింగ్ పూర్తికాని బీఎల్‌ఓలకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించి త్వరితగతిన మ్యాపింగ్ పూర్తి చేయిస్తామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఇచ్చిన ప్రతి సూచనను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. డీఎస్‌సీఎస్ అనామలీస్, ఏఎస్‌డీ జాబితాల తయారీ, బీఎల్‌ఓ పెండింగ్ అంశాల పరిష్కారం, మ్యాపింగ్ సమస్యలు, ఫోటో అప్‌డేషన్ తదితర పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వచ్చే శనివారం మరోసారి సమీక్ష నిర్వహిస్తానని... అప్పటిలోపు గణనీయమైన పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వందేళ్ల భూ సమస్యకు తెర..

## 500 కుటుంబాలకు ఇంటి పట్టాల మార్గం సుగమం

**చింతల ముని నగర్‌లో 22-ఏ నిషేధిత జాబితా సమస్య పరిష్కారం - కలెక్టర్, అధికారులను సన్మానించిన లబ్ధిదారులు**










**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16)**
దాదాపు శతాబ్ద కాలంగా కొనసాగుతున్న భూ సమస్యకు జిల్లా యంత్రాంగం శాశ్వత పరిష్కారం చూపడంతో కల్లూరు మండలం చింతల ముని నగర్‌కు చెందిన 500 కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. సర్వే నంబర్ 448/ఏ3లోని 8.10 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన 22–ఏ నిషేధిత జాబితా సమస్య పరిష్కారమవడంతో ఇంటి పట్టాల జారీకి మార్గం సుగమమైంది.చింతల ముని నగర్‌లోని కుటుంబాలు తమ పూర్వీకుల కాలం నుంచి అక్కడే నివసిస్తున్నప్పటికీ, 1982లో పట్టాలు మంజూరైన తర్వాత కూడా భూమి నిషేధిత జాబితాలో ఉండటంతో కొనుగోలు, విక్రయాలకు అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సమస్యను పరిశీలించి పరిష్కరించడంతో లబ్ధిదారులు కలెక్టరేట్‌కు చేరుకుని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒకే సమస్యతో వందలాది కుటుంబాలు ఇబ్బంది పడుతున్నప్పుడు దానిని ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించడం తమ బాధ్యత అని చెప్పారు. జిల్లాలో ఇలాంటి మరో 20 ప్రధాన భూ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు.
పట్టా, ఇనాం, ప్రభుత్వ భూములు, 22–ఏ నిషేధిత జాబితాలకు సంబంధించిన లోపాలను సరిదిద్దుతూ భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. రీ–సర్వేలో పాస్‌బుక్‌లు జారీకి ముందే ఆన్‌లైన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.లబ్ధిదారుల సన్మానంపై స్పందించిన కలెక్టర్, "సమస్యతో వస్తారని అనుకున్నా.. సమస్య పరిష్కారమైన ఆనందాన్ని పంచుకోవడానికి వచ్చారని తెలిసి ఎంతో సంతోషంగా అనిపించింది. అందరికీ ఒకేసారి న్యాయం చేయలేకపోవడమే మా బాధ. అయితే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పనిచేస్తున్నాం" అని పేర్కొన్నారు.భావోద్వేగానికి గురైన లబ్ధిదారులు మాట్లాడుతూ, "ఎన్నో ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగాం. ఆశలు వదిలేసుకున్న సమయంలో కలెక్టర్ చొరవతో మా సమస్యకు ముగింపు లభించింది. ఇన్నేళ్లుగా మోసిన మానసిక భారం ఈరోజుతో దిగిపోయింది" అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్డీవో సందీప్ కుమార్, తహసీల్దార్ ఆంజనేయులను లబ్ధిదారులు ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# ఫేజ్-2 ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలి

**పోస్టుల పునర్వ్యవస్థీకరణ, ఈ-కేవైసీ, పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీపై ప్రత్యేక దృష్టి -ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్**






**నంద్యాల బ్యూరో, జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా గతంలో జిల్లా స్థాయిలో ఉన్న పలు పోస్టులను జోనల్ పరిపాలనా పరిధిలోకి తీసుకువచ్చినట్లు సాధారణ పరిపాలన శాఖ (సర్వీసెస్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం అమరావతి నుండి పరిపాలనా పునర్వ్యవస్థీకరణ, పోస్టుల విభజన, ఫేజ్–2 ఉద్యోగాల భర్తీ, రెవెన్యూ సంబంధిత అంశాల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ మాట్లాడుతూ, పరిపాలనా సంస్కరణల్లో భాగంగా గతంలో జిల్లా స్థాయిలో ఉన్న పలు పోస్టులను జోనల్ పరిపాలనా పరిధిలోకి తీసుకువచ్చామని తెలిపారు. కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ–జోన్ల ఏర్పాటుకు అనుగుణంగా పోస్టుల పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నామని, ఇందుకు సంబంధించిన అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను ఆర్థిక శాఖ, సాధారణ పరిపాలన శాఖల ద్వారా దశలవారీగా జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఫేజ్–2 ఉద్యోగ నియామకాల కింద రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,468 ఖాళీలను గుర్తించినట్లు పేర్కొంటూ, ఆయా పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ ప్రక్రియను 2026 ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన శాఖలు, కేడర్లలో పోస్టుల విభజన ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఫేజ్–2 ఖాళీల భర్తీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. పోస్టుల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి అవసరమైన అన్ని వివరాలను కాడస్ట్రల్ విభాగానికి పంపించినట్లు, సంబంధిత పత్రాల ధృవీకరణ (డాక్యుమెంట్ వెరిఫికేషన్) ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ తుది దశకు చేరుకుందని, మరో రెండు రోజుల్లో సుమారు 25 పాస్‌బుక్స్ అందనున్నాయని, అనంతరం మిగిలిన పాస్‌బుక్స్ పంపిణీని కూడా పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే ఆగస్టు నెల కార్యాచరణలో భాగంగా 28 గ్రామాలను ఎంపిక చేశామని, సంబంధిత డేటా శాతాన్ని పరిశీలించి అవసరమైన సవరణలు చేసి అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించామన్నారు. డ్రాఫ్ట్ ఈ–కేవైసీతో పాటు ఇతర రిమార్క్స్ ఎంట్రీల ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com